
CCPS
An AIChE Technology Alliance
Center for Chemical Process Safety
www.aiche.org/ccps

Process Safety Beacon
10 YEAR ANNIVERSARY
http://www.aiche.org/CCPS/Publications/Beacon/index.aspx
Messages for Manufacturing Personnel

This issue sponsored by
ioMosaic
www.iomosaic.com

# అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనే సంసిద్ధత - టైటానిక్ ప్రమాదము

జూలై 2012





టైటానిక్ ఓడ ఉత్తర అట్లాంటిక్ సముద్రంలో మంచుకొండను ఢీకొని సుమారు రెండున్నర గంటల తరువాత ముక్కలు ముక్కలుగా సముద్రంలో మునిగిపోయి, సరిగ్గా ఏప్రిల్, 15, 2012 నాటికి వంద సంవత్సరములు పూర్తి అయ్యింది. 1500 పైచిలుకు ప్రయాణికులు ఈ చారిత్రాత్మక ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన వివరిస్తూ అనేక సినిమాలు, లఘుచిత్రాలు, వ్యాసాలు, డాక్యుమెంటరీలు, పుస్తకాలు వ్యాప్తి చెందాయి. చాలామంది విశ్లేషకులు నౌకా నిర్మాణ జాగ్రత్తల గురించి, నౌక కెప్టెన్ మరియు సిబ్బంది యొక్క పనితీరు గురించి అనేక విషయాలను ప్రస్తావించారు. నౌక నిర్మాణం ఎలా ఉన్నా! నౌక కెప్టెన్ పనితీరు ఎలా ఉన్నా, అత్యవసర పరిస్థితి ఎదుర్కొనే సంసిద్ధత ఉన్నట్లయితే అనేకమంది ప్రాణాలను కాపాడగలిగేవారు.

నౌక మునిగిపోవడానికి దారితీసిన అత్యవసర పరిస్థితిని ధీటుగా ఎదుర్కొలేకపోవడంలో సంభవించిన లోపాలను సోదాహరణంగా మీ ముందు ఉంచుతున్నాము.

- టైటానిక్ ఓడ సామర్ధ్యానికి లేదా ప్రయాణీకులకు, సిబ్బందికి సరిపడినన్ని "లైఫ్ బోట్లు" లభ్యంగా లేవు. నౌక యొక్క ప్రతిష్ఠపై అపారమైన నమ్మకం ఉండటమే దీనికి కారణంగా భావించవచ్చు.
- లైఫ్ బోట్లతో ఎప్పుడూ "మాక్ డ్రిల్స్" నిర్వహించబడలేదు. అందువల్ల చాలామందికి లైఫ్‌బోట్లను ఎలా వినియోగించాలి ఎక్కడికి వెళ్ళాలి/ఎలా వెళ్ళాలి తెలియలేదు.
- ప్రమాదం సంభవించిన వెంటనే నౌక నుంచి బయలుదేరిన మొదటి లైఫ్‌బోట్లలో పూర్తిగా జనం ఎక్కకపోవడం, తాము ఉన్న లైఫ్‌బోటు మునిగిపోతుందేమో అన్న భయంతో మంచునీటితో చిక్కుకున్న సహచరులను సహితం వదిలి మొదటి లైఫ్‌బోటు వెళ్ళిపోవడం.
- నౌక కెప్టెన్ మరియు సిబ్బంది ప్రమాదాన్ని అంచనావేయడంలో విఫలమయ్యారు. ప్రయాణీకులు నౌకను వదలి వెళ్ళండి అనే సంకేతాన్ని ఇవ్వడంలో జాప్యం చేయడం వల్ల చాలా ప్రాణనష్టం సంభవించింది. ప్రమాదాన్ని కెప్టెన్ ముందుగా సూచించినట్లయితే, క్రమపద్ధతి లైఫ్‌బోట్ల ద్వారా ప్రయాణీకులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగేది.

## మీరు ఏమి చేయగలరు?





→ సాధారణంగా ఉత్పత్తి కర్మాగారములలో అనేక విధములైన "మాక్ డ్రిల్స్"ను నిర్వహిస్తుంటారు. ఇందులో అగ్నిప్రమాదం, గ్యాస్ లీకులు, రసాయనం సంసిద్ధత పొర్లడంలో పునరావాసం సంసిద్ధత మరియు ప్రతికూల వాతావరణం. ఈ సందర్భాలలో మీ యొక్క బాధ్యతను గుర్తెరగండి. పరిస్థితులను బట్టి మారుతుంది.

→ మాక్ డ్రిల్స్ నిర్వహించినపుడు లేదా అత్యవసర పరిస్థితిలో ప్రతి ఒక్కరూ తమకు నిర్దేశించిన విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారా! గమనించండి!

→ ముఖ్యంగా క్రొతగా పనిలో జేరిన ఉద్యోగులు, సందర్శకులు, కాంట్రాక్టర్లను గమనించండి. వారికి భద్రతపై అవగాహన పెంచండి.

→ డ్రిల్‌లో మీరు గమనించిన లోపాన్ని మీ సూపర్‌వైజర్‌కు తెలపండి. కొన్ని ఉదా: నిర్ణీత సమయంలో పూర్తిగా చెయ్యలేని పనుల గురించి; ప్రమాద పరిస్థితిలో గల ఆత్రుత వల్ల చేయలేని పనులు; బయటకు వెళ్ళే మార్గాన్ని సూచించే గుర్తులు సరిగా కనిపించకపోవడం; లేదా అయోమయంలో పడేసేలా ఉండటం; అత్యవసర అలారంలు, స్పీకర్స్ వినబడకపోవడం; భద్రతా పరికరాలు సరియైన కండీషన్‌లో లేకపోవడం. వీటన్నింటినీ వెంటనే రిపోర్టు చెయ్యండి. అవి ఏదో ఒక రోజున ఒక జీవితాన్ని కాపాడగలవు.

→ మాక్ డ్రిల్స్‌ను క్రమం తప్పకుండా శ్రద్ధగా నిర్వహించడం - ఇతరులకు కూడా వాటి ఆవశ్యకతను తెలపండి. డ్రిల్స్‌ను తేలికగా తీసుకోకుండా, వాటిని ఇతర యూనిట్ సభ్యులు కూడా భాగస్వామ్యం చేయడంలో మీరు దానిని ఒక సాంఘిక ఘటనగా నిర్వర్తించండి.

→ ఇతర కర్మాగారాలలో జరిగిన సంఘటనను గురించి చదివినపుడు అవి మీ కర్మాగారమునకు కూడా అన్వయించుకొని తగుజాగ్రత్తలు ముందుగా తీసుకోండి. వారి తప్పుల నుండి పాఠాలను నేర్చుకోండి. మీ కర్మాగారాన్ని మరింత క్రమంగా మరింత భద్రంగా నడిపే చర్యలు గైకొనండి.

→ ప్రమాదాన్ని ధీటుగా ఎదుర్కొనే విధానాన్ని అవలంభించడం ద్వారా కర్మాగారానికి రక్షణ కల్పించండి. ఆ సాంకేతిక విజ్ఞానము, లేకపోతే ప్రమాదాన్ని ఎదుర్కోవడం కష్టం అని మరువకండి!

**ఉత్పత్తి సంబంధిత భద్రతా పాఠాలు కేవలం మన పరిశ్రమ ద్వారానే రావలసిన అవసరం లేదు!**

AIChE © 2012. All rights reserved. Reproduction for non-commercial, educational purposes is encouraged. However, reproduction for the purpose of resale by anyone other than CCPS is strictly prohibited. Contact us at ccps_beacon@aiche.org or 646-495-1371.

The Beacon is usually available in Arabic, Afrikaans, Chinese, Danish, Dutch, English, French, German, Greek, Gujarati, Hebrew, Italian, Japanese, Korean, Malay, Marathi, Norwegian, Persian, Polish, Portuguese, Romanian, Russian, Spanish, Swedish, Telugu, Thai, and Vietnamese.